మీ గళం.. మా కలం...!
# నమస్తే హైదరాబాద్
www.namasthehyderabad.in
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :183 ఎడిటర్: గొడిశాల సోమయ్య ఆదివారం 01-12-2024 పేజీలు :4 వెల : 2రూ

## రుణమాఫీపై మోదీ, కేసీఆర్‌తో చర్చకు సిద్ధం.



నమస్తే హైదరాబాద్ : దేశ చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్‌లో రైతు పండుగ సభలో మాట్లాడిన ముఖ్యమంత్రి.. రుణమాఫీ విషయంలో తమ చిత్తశుద్ధిని నిరూపించుకున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఓఆర్ఆర్‌ను అమ్మి రుణమాఫీ చేసిందని, అది కూడా రూ.11 వేల కోట్లే అని ఆరోపించారు సీఎం రేవంత్. బీఆర్ఎస్ హయాంలో జరిగిన రుణమాఫీ వడ్డీలకే సరిపోయిందంటూ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు..రుణమాఫీపై మోదీ, కేసీఆర్‌తో చర్చకు సిద్ధం.. తొలి ఏడాదిలోనే రాష్ట్రంలోని 25 లక్షల రైతు కుటుంబాలకు రూ. 21 వేల కోట్ల రుణమాఫీ చేశామని అన్నారు. ఏడాది పాలనలో రైతుల కోసం రూ. 54 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. రుణమాఫీ చేస్తా అని చెప్పి నాలుగు దఫాలుగా మాఫీ చేయలేకపోయారని విమర్శించారు. ఒకవేళ కేసీఆర్ తొలి ఏడాది రుణమాఫీ చేసి ఉంటే వడ్డీలు కట్టాల్సిన అవసరం లేకుండాపోయేదన్నారు. రుణమాఫీపై ప్రధాని మోదీ, కేసీఆర్‌తో చర్చించేందుకు సిద్ధమని సవాల్ విసిరారు.

రుణమాఫీ, ఉచిత కరెంట్, రైతు బీమా, మద్దతు ధర.. కాంగ్రెస్ పేటెంట్

రుణమాఫీ, ఉచిత కరెంట్, రైతు బీమా, మద్దతు ధర కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని రేవంత్ రెడ్డి అన్నారు. ఒక రైతు బిడ్డగా రైతుల కష్టాలు ఏమిటో తనకు తెలుసన్నారు. రైతులు సంతోషంగా ఉంటే బీఆర్ఎస్ నేతలకు నిద్ర పట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వయసులో చిన్నవాడిని అయినా.. మీ ఆశీర్వాదంతో సీఎం కుర్చీ పాలమూరు బిడ్డకు ఇచ్చారంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఏనాడు మంత్రిగా, కేంద్ర మంత్రిగా పనిచేయలేదన్నారు. అయితే.. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ నేతలను, మంత్రులను పేరు పేరున అభినందించారు.

## ఎన్నికల ఓటమికి అసలైన కారణాలు ఏంటి..?



నమస్తే హైదరాబాద్ : వరుస పరాజయాలతో సతమతమవుతున్న కాంగ్రెస్ పార్టీ ఎట్టకేలకు తమ ఓటమికి గల అసలు కారణాలను గుర్తించే ప్రయత్నం ప్రారంభించింది. ఇన్నేళ్లుగా 'ఆత్మస్తుతి %-% పరనింద' అన్న చందంగా తమ ఓటమికి ఇతరులనే కారణాలుగా నిందిస్తూ వచ్చిన ఆ పార్టీ తాజాగా జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (%జఔజ%) సమావేశంలో కొంతమేర ఆత్మపరిశీలన చేసుకుంది. మరీ ముఖ్యంగా మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ పేలవ ప్రదర్శనపై ఆ పార్టీలో అంతర్మథనం మొదలయ్యింది. తమ లోపాలు, బలహీనతలను గుర్తించే స్థితికి చేరుకుంది.గత పదేళ్లలో జరిగిన అనేక రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రజాదరణ పొందలేకపోయింది. ఒకట్రెండు రాష్ట్రాల్లో అధికారం చేపట్టగలిగినప్పటికీ.. అక్కడ ప్రత్యర్థులపై వ్యతిరేకతే ఆ పార్టీని గెలిపించింది తప్ప ప్రజల్లో పెరిగిన ఆదరణ కాదన్నది జగమెరిగిన సత్యం. అందుకే ఒకసారి అధికారం చేపట్టిన రాష్ట్రంలో వరుసగా మరోసారి గెలవలేకపోతోంది. ఆ పార్టీ ప్రత్యర్థి భారతీయ జనతా పార్టీ (%దీజీూ%) మాత్రం ఐదేళ్ల పాలన తర్వాత సహజంగా ఏర్పడే ప్రభుత్వ వ్యతిరేకతను అధిగమిస్తూ.. సానుకూల ఓటుతో వరుసగా రెండోసారి, మూడోసారి సైతం గెలుపొందుతూ దూసుకుపోతోంది. తాము గెలిచినప్పుడు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (%జుఎవీ%)పై కలగని అనుమానాలు, సందేహాలు.. ప్రత్యర్థి గెలిచినప్పుడు మాత్రమే 2లో

## 317 జీవోలో సవరణ...వారికి ఊరట..

నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: 317 జీవో బాధితులకు తెలంగాణ ప్రభుత్వం ఊరట కల్పిచింది. స్థానిక కేడర్ పరస్పర అవగాహనతో బదిలీలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ జారీ చేసింది. ఒకే సబ్జెక్టు బోధించే ఇద్దరు ఉద్యోగులు ఒకరి స్థానంలోకి మరొకరు పరస్పర అవగాహనతో బదిలీ అయ్యేందుకు అవకాశాన్ని కల్పించింది. కేబినెట్ సబ్ కమిటీ సిఫారసు మేరకు 317జీవో బాధితుల కోసం తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డిసెంబర్1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్స్ కోసం వెబ్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించింది. ఆ మేరకు జీవో 245ను ప్రభుత్వం విడుదల చేసింది. జీవో 317కు సంబంధించి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మార్గదర్శకాలు విడుదల చేసింది. కేబినెట్ సబ్ కమిటీ సిఫార్సుల మేరకు మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ మేరకు జీవో 243, 244, 245 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. మ్యూచువల్, మెడికల్, స్పౌస్ ఆధారంగా 317 బాధిత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని నిర్ణయం తీసుకుంది. మూడు కేటగిరీలకు సంబంధించి విడివిడిగా మార్గదర్శకాలు జారీ చేసింది. ఖాళీల ఆధారంగా స్థానిక కేడర్లో మార్పు, బదిలీకి అవకాశం కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ




చేసింది.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటైన తర్వాత నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పది జిల్లాలను 33 జిల్లాలుగా చేసింది. ఆయా జిల్లాల్లో పాలనా వ్యవహారాల కోసం వర్క్ టూ ఆర్డర్ కింద ఉద్యోగులను కేటాయించినా.. శాశ్వత కేటాయింపులు చేయలేదు. 2018 ఎన్నికలకు ముందు ప్రభుత్వ కొలువుల కేటాయింపులో కొత్త జోనల్ వ్యవస్థను ప్రవేశపెట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణలోని పది జిల్లాలు కలిపి జోన్5, జోన్ 6 కింద ఉండేవి. కానీ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి జిల్లాల సంఖ్య పెరిగిన తర్వాత రాష్ట్రం మొత్తాన్ని ఏడు జోన్లుగా, రెండు మల్టీ జోన్లుగా చేశారు. దీనికి కేంద్రం 2021లో ఆమోదం తెలిపింది.

## దమ్ముంటే నిరూపించండి.



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: గురుకులాల్లో జరుగుతున్న ఘటనల వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉందనే అనుమానం ఉందని... ఆయన ఒక మాఫియాను నడిపించారని మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేత ప్రవీణ్ కుమార్ స్పందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ నేత ప్రవీణ్ కుమార్ సవాల్ విసిరారు. దమ్ము ఉంటే తన మీద విచారణకు ఆదేశించాలని ఛాలెంజ్ చేశారు. ఏ విచారణకైనా తాను సిద్ధమని అన్నారు. శనివారం ఏబీఎన్‌తో ప్రవీణ్ కుమార్ మాట్లాడారు. దమ్ముంటే తన మీద విచారణకు ఆదేశించాలని చెప్పారు. తన విద్యార్థులు గురుకులాల్లోనే కాదని.. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఉంటారని గుర్తుచేశారు. రూ. 99 కోట్లు కాదని.. రూ. 999 కోట్లు పేద విద్యార్థుల కోసమే ఖర్చు పెట్టానని స్పష్టం చేశారు. 'ప్రభుత్వం మిది ...నిఘా వ్యవస్థలు మీ చేతిలోనే ఉన్నాయి' అని అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అనుకుంటే నేరుగా తన మీద విచారణ చేయించవచ్చు అని తెలిపారు. చిల్లర మాటలు కొండా సురేఖాకు సరి కావని ప్రవీణ్ కుమార్ అన్నారు.

## నీటిపారుదల శాఖ అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సచివాలయంలో నీటిపారుదల శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతి కుమారితో పాటు సంబంధిత శాఖ అధికారులు హాజరయ్యారు. నీటిపారుదల శాఖ అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటాలను దక్కించుకోవాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం జరగకుండా ట్రిబ్యునల్ ఎదుట సమర్థవంతమైన వాదనలు వినిపించాలని సూచించారు. ట్రిబ్యునల్ నీటి వాటాల పంపిణీ చేసేవరకు గోదావరి, కృష్ణా బోర్డుల జోక్యం ఉండకూడదని సుప్రీంకోర్టులో వాదనలు 2లో

## నా జన్మధన్యమైంది...

నమస్తే హైదరాబాద్ : సిద్దిపేట: చిన్నపిల్లలకు గుండె సంబంధిత అన్ని శస్త్ర చికిత్సలు అందించే హార్ట్ సెంటర్‌గా కొండపాక సత్యసాయి సంజీవని కార్డియాలజీ, రీసెర్చ్ ఇన్స్‌స్టిట్యూట్ మారనుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తెలిపారు. ఈ ఇన్స్‌స్టిట్యూట్‌ను ట్రస్టు సభ్యులు శ్రీనివాస్, కేవీ రమణాచారితో కలిసి హరీష్‌రావు ఇవాళ(శనివారం) సందర్శించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ... ఈ ఆస్పత్రిలో ఈ నెల 2లో



# ఎన్నికల ఓటమికి అసలైన కారణాలు ఏంటి..?

వెలిబుచ్చుతున్న కాంగ్రెస్ పార్టీ.. తాజాగా మహారాష్ట్ర ఓటమి అనంతరం మరోసారి ఆ రాగం అందుకుంది. ఈ విషయంలో 'పరనింద' వీడకపోయినా.. వర్కింగ్ కమిటీ సమావేశంలో పార్టీలో నెలకొన్న లోపాలు, బలహీనతలు, సమస్యలను మాత్రం కొంతమేర గుర్తించగలిగింది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన ప్రారంభోపన్యాసంలో ఈ అంశాలను ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే అనైక్యతకు మారుపేరుగా, క్రమశిక్షణారాహిత్యానికి కేరాఫ్ అడ్రస్‌గా చెప్పుకుంటారు. ఒక అంశంపై ఒక్కో నేత ఒక్కోలా స్పందిస్తుంటారు. పార్టీ వైఖరి ఏంటో తెలుసుకోకుండా మాట్లాడుతుంటారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి పదవిని ఆశించి భంగపడ్డ నేతలు వేరు కుంపట్లకు తెరలేపుతూ సొంత ప్రభుత్వాలను, తద్వారా పార్టీని ఇబ్బందులకు గురిచేస్తుంటారు. పార్టీ నిర్ణయాన్ని శిరోధార్యంగా భావించకుండా ధిక్కరిస్తూ అది తమ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యానికి కొలమానంగా చెబుతుంటారు. అదే భారతీయ జనతా పార్టీలో అంతర్గతంగా ఎన్ని విబేధాలున్నా, స్పర్ధలున్నా సరే.. అత్యంత క్రమశిక్షణ పాటిస్తూ పార్టీ నిర్ణయాన్ని శిరసావహిస్తుంటారు. ఖర్గే ప్రసంగంలో ఆయన ఈ రెండు అంశాల గురించే గట్టిగా నొక్కి చెప్పారు. ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుని, సంస్థాగత లోపాలు, బలహీనతలను సరిదిద్దుకోవాలని హితవు పలికారు. ఐక్యత లేకుండా పరస్పర వ్యతిరేక ప్రకటనలు పార్టీకి తీరని నష్టం కల్గిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలలో ఐక్యంగా పోరాడి, ఒకరిపై ఒకరు నిందారోపణలు చేసుకోవడం మానేస్తే తప్ప, ప్రత్యర్థులపై పైచేయి ఎలా సాధించగలం అంటూ క్లాస్ తీసుకున్నారు. "మనం కఠినమైన క్రమశిక్షణను పాటించడం ముఖ్యం. ప్రతి సందర్భంలోనూ ఐక్యంగా ఉండాలి. పార్టీకి క్రమశిక్షణ అనేది ఆయుధం. కలసికట్టుగా ఉంటేనే గెలుస్తాం. విడిపోతే పడిపోతాం. పార్టీ బలంగానే ఉంటేనే మనం బలంగా ఉంటాం అన్న విషయం ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి" అంటూ ఆయన హితబోధ చేశారు.

# నా జన్మధన్యమైంది...

23వ తేదీన చిన్నారుల గుండె సంబంధిత శస్త్ర చికిత్సలు ప్రారంభమయ్యాయని హరీష్‌రావు తెలిపారు. ఇప్పటి వరకు 18 మంది చిన్నారులకు విజయవంతంగా ఆస్పత్రి వైద్యులు శస్త్ర చికిత్సలు నిర్వహించారని కొనియాడారు. శస్త్ర చికిత్సలు అయిన పిల్లల తల్లిదండ్రులను, ఆస్పత్రి వైద్యులను పలకరించి, పిల్లల ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఇది చాలా అద్భుతమైన రోజని.. ప్రజా జీవితంలోచాలా కార్యక్రమాలు చేస్తుంటామని.. కానీ ఈ రోజు ఇక్కడ ఆపరేషన్ జరిగి, గిఫ్ట్ ఆఫ్ లైఫ్ పొందిన పిల్లలను చూసి తన జన్మధన్యమైందని వ్యాఖ్యానించారు. ఇంత పెద్ద ప్రభుత్వాలు చేయలేని పనిని ఈ సంస్థ చేస్తుందని తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డల గుండె జబ్బులకు శస్త్ర చికిత్సలు అందిస్తున్నారని చెప్పారు. దేశంలో ఈ ఆస్పత్రి ఐదోదని.. చుట్టుపక్కల రాష్ట్రాల ప్రాంతాలకు ఇది వరమని అన్నారు. గుండె జబ్బులకు సంబంధించి చికిత్సకు రూ. 5 లక్షల వరకూ ఖర్చు అవుతుందని హరీష్‌రావు తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇది నిజంగా సంజీవని లాంటిదేనని ఉద్ఘాటించారు. ఇంతకంటే గొప్ప పని ఏముంటుందని అన్నారు. సంస్థ చైర్మన్ శ్రీనివాస్ పేదల ఆశీస్సులు పొందారన్నారు. కార్పొరేట్ ఆస్పత్రులు ఇచ్చే కోట్ల రూపాయల ఆఫర్లను కాదని, ఇక్కడ సేవ చేస్తున్న వైద్యులు ఎంతో గొప్పవారని ప్రశంసించారు. వైద్య విద్య చదివిన వైద్యులు.. వారి చదువును పేదల సేవకు అందిస్తున్నారని చెప్పారు. ఇక్కడ వైద్యం పొందిన చిన్నారులు తాము డాక్టర్లమై ఇక్కడే ఉచిత వైద్య సేవలందిస్తామని చెబుతున్నారని.. స్ఫూర్తి ఇదని కొనియాడారు. ఇక్కడి విద్యాలయం ఒక యూనివర్సిటీగా మారాలని సూచించారు. ఇక్కడి ఆస్పత్రిలో నయం కానిది ఏదైనా ఉంటే దేశంలో అది ఎక్కడా నయం కాదని చెప్పారు. ఆరు రోజుల్లో 18 మంది పిల్లలకు గుండె ఆపరేషన్లు చేసి వారికి పునర్ జన్మనిచ్చి వారిని ఆనందంగా ఇంటికి పంపుతున్నారని చెప్పారు. మధుసూదనాచారి, సత్యసాయి వారు ఈ ప్రాంతానికి ఇచ్చిన వరం ఇదని హరీష్‌రావు తెలిపారు.

# నీటిపారుదల శాఖ అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

వినిపించాలని అధికారులకు సూచించారు. సీతారామ ప్రాజెక్టు, సమ్మక్క బ్యారేజీకి అవసరమైన అనుమతులు తీసుకోవాలని తెలిపారు. పూర్తి ఆయకట్టుకు నీరందించేందుకు అవసరమైన పనులన్నీ త్వరగా చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. కాగా.. ప్రాజెక్టులవారీగా ఆయకట్టు వివరాలలో కొంత గందరగోళం ఉందన్నారు. గ్రామాలు, మండలాల వారీగా ప్రాజెక్టుల ఆయకట్టు వివరాలు సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే పెండింగ్ ప్రాజెక్టుల వివరాలను అధికారులు సీఎంకు వివరించగా.. ప్రాధాన్యతలవారీగా ఆ పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రణాళికలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఇదే సమయంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితిపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. కల్వకుర్తి ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ ఎందుకు ముందుకు సాగడం లేదని అధికారులను ప్రశ్నించారు. నారాయణపేట–కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని.. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మొదటి ప్రాధాన్యతగా తీసుకుని.. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనుల్ని పూర్తి చేయాల్సిందిగా చెప్పారు. ఆ ప్రాజెక్టును పూర్తి చేస్తే.. 4లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించవచ్చని వివరించారు. కొన్ని ప్రాజెక్టులను గ్రీన్ ఛానెల్ ద్వారా వేగంగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.



# కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ బి ఆర్ ఎస్ పార్టీ కృషి వల్లనే వచ్చింది

## బి ఆర్ ఎస్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్



కాజిపేట్ నవంబర్ 30 నమస్తే హైదరాబాద్ కాజీపేట ప్రజల చిరకాల వాంఛాయన కోచ్ ఫ్యాక్టరీ టిఆర్ఎస్ పార్టీ కృషి వల్లనే ఏర్పాటు అయిందని పశ్చిమ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మాజీ ప్రభుత్వ చీఫ్ వినయ్ భాస్కర్ కాజీపేట జంక్షన్ రైల్వే స్టేషన్ ముందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు ఎమ్మెల్యేలు చేయని పనులు చేసినట్టుగా చెప్పుకొని ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఎమ్మెల్యే గానీ ఎంపీ గాని పార్లమెంట్ అసెంబ్లీలో ఏమన్నా మాట్లాడారా రైల్వే అధికారులకు గాని ఏమైనా వినతి పత్రాలు ఇచ్చారా ఎలా కాంగ్రెస్ పార్టీ తెచ్చిందని చెప్పుకుంటున్నారని కోచ్ ఫ్యాక్టరీ సజీవంగా బతికించడానికి బతికించింది టిఆర్ఎస్ పార్టీ అని ఇదే కాజీపేట చౌరస్తాలో ఎన్నో రాస్తారోకాలు రౌండ్ టేబుల్ సమావేశాలునా ఆధ్వర్యంలోఎన్నో కార్యక్రమలు ఏర్పాటుచేసినమని కెసిఆర్ విభజన చట్టంలో పొందుపరిచేదాక పోరాటం చేసినారని కోచ్ ఫ్యాక్టరీ మంజూరుకు బిఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలతో ముందుండి వెంబడి పడిందని కాజీపేట్ జంక్షన్ ను డివిజన్ స్థాయికి తీసుకువెళ్లాలని అలాగే కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు 60% అలాగే బోడగుట్ట ప్రజలకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేసేదాకా కేంద్రంపై ఉద్యమం కొనసాగిస్తామని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వరరావు సంకు నర్సింగరావు టిఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్ సుంచు కృష్ణ టిఆర్ఎస్ అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్ సిరుమాళ్ళ దశరథం కాటాపురం రాజు దువ్వ కనకరాజు పాలడుగుల శివకుమార్ బ్రదర్ కోట రంజిత్ ఎండి అఫ్జల్ కోండ్ర శంకర్ ఎండి సోనీ ఎస్ డి సర్వర్ ఎస్కే మహమూద్ బరిగల వినయ్ పి సురేష్ బాబు మిట్టపల్లి రవీందర్ గడ్డం నరహరి పాలడుగుల రవి తదితరులు పాల్గొన్నారు

# రైతు పండుగ సంబరాల్లో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు




నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 30: తుంగతుర్తి మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో రైతు పండుగ సంబరాల్లో భాగంగా శనివారం ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవ సంబరాల్లో భాగంగా నిర్వహించిన రైతు పండుగలో పాల్గొని మాట్లాడారు. దేశ చరిత్రలో ఎన్నడూ ఏ ప్రభుత్వం కూడా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన దాఖలాలు లేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు రెండు లక్షల రుణమాఫీ మరియు సన్నధాన్యానికి 500 బోనస్ ఇచ్చిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో వందనపు వెంకటేశ్వర్లు సిబ్బంది యాదగిరి ఉమేష్ మహేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

# ఫుడ్ పాయిజన్ కి కారణమైన వారిని శిక్షించాలి

- విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలి
- ప్రభుత్వ పాఠశాలల సమస్యలను పరిష్కరించాలి
- ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం
- ఎర్ర అఖిల్ కుమార్ పిడిఎస్యు రాష్ట్ర సహయ కార్యదర్శి



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 30: ప్రభుత్వ వైఫల్యాల కారణంగానే ఫుడ్ పాయిజన్ ఘటనలు అని పీడీఎస్యు రాష్ట్ర సహయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ అన్నారు. ఈ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలోని సమస్యలు పరిష్కరించాలని, మధ్యాహ్న భోజన పాయిజన్ కి కారకులను శిక్షించాలని, రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజనంలో అనేకమంది విద్యార్థులు అనారోగ్యాల గురైన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యాశాఖ మంత్రి నియమించాలని ప్రభుత్వ పాఠశాలల బంద్ ను పీడీఎస్యు అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పీడీఎస్యు రాష్ట్ర సహయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ మాట్లాడుతూ త్యాగాల తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు బలహీనవర్గాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో హాస్టల్స్ లలో,గురుకుల పాఠశాలలో చదువును కొనసాగిస్తున్నారు అన్నారు. వీరికి రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనం అందిస్తున్నం విద్యార్థులు పౌష్టికంగా ఉండాలని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ర్యాంకులు తీసుకురావాలని ప్రభుత్వాలు హామీలను ఇస్తున్నారు కానీ అవి ఏ ఒక్కటి అమలు కావడం లేదు అన్నారు. విద్యార్థులకు అందించాల్సిన మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం లోపం ఉండడం వల్ల కలుషితం అయ్యి అనేకమంది విద్యార్థులు ఆస్పత్రుల పాలవుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మధ్యలో ప్రభుత్వ జిల్లా ఉన్నత పాఠశాలలో రెండుసార్లు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఫుట్పాయిజన్ కావడం అనేది అది కూడా అధికారుల పర్యవేక్షణ లోపం, ఇది వాళ్ల నిర్లక్ష్యానికి నిదర్శనమని అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడిచిపోతున్న ఇప్పటివరకు విద్యా శాఖ మంత్రి నియమించలేదు అన్నారు. విద్యా సంస్థలపైన పర్యవేక్షణ లేదు అన్నారు. చాలా ఎంఈఓ పోస్టులు ఖాళీగా మిగిలిపోయాయి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వస్తువులు అసలే లేవు అన్నారు. విద్యార్దుల సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఉచిత పథకాల పేరుతోనే ప్రజల్ని పక్కదో పటించడం అనేది సరైనది కాదని అన్నారు. అదే విధంగా ప్రయివేటు,కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తు ప్రభుత్వ పాఠశాలలను పర్యవేక్షణ చేయని సూర్యాపేట విద్యాశాఖ అధికారిని టర్మినేట్ చేయాలన్నారు. తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించి, ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఫుడ్ పాయిజన్ కారకులను శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనియెడల పీడీఎస్యు ఆధ్వర్యంలో మంత్రుల, ఎమ్మెల్యే ల ఇళ్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్యు జిల్లా నాయకులు సూరం విజయ్, వినయ్, మాతంగి విజయ్, వంటికొమ్ము నగేష్,వివేక్, సాయి, శ్రీకాంత్, రాజు, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# నాగారం మండలం వడ్డెర సంఘం అధ్యక్షులుగా ఓర్సు వీరాస్వామి

నాగారం, నమస్తే హైదరాబాద్ :(నవంబర్ 30) వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు ఆలకుంట్ల బాలకృష్ణ ఆధ్వర్యంలో నాగారం మండల వడ్డెర సంఘం అధ్యక్షుని గా ఓర్సు వీరస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాగారం మండలం వడ్డెర సంఘం యూత్ అధ్యక్షుడిగా ఓర్సు పవన్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గొలుసుల మహేష్, కొడుదల మహేష్ తిరుమలగిరి మండల అధ్యక్షులు కొడిదల రాజు, జిల్లా యూత్ అధ్యక్షులు నవీన్, సోషల్ మీడియా జిల్లా ఇంచార్జ్ శివరాత్రి గోపి, మండల నాయకులు మల్లయ్య, గురువయ్య, చంద్రయ్య వెంకన్న,భాస్కర్,మహేష్,గణేష్, ఇద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ హెచ్ఐవి దినోత్సవ అవగాహన కార్యక్రమం



నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) : చందానగర్ డివిజన్ పరిధిలోని శ్రీ లేపాక్షి జూనియర్ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు %ఎ×ఎ/హా×ణా% వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మిఅధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన %+%. గురుప్రకాష్ (విశ్రాంత %ణవజూబ్ఎ% పౌరా మెడికల్ ఆఫీసర్, గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ) విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అతి భయంకరమైన వ్యాధులలో %ఎ×ఎ% ఒకటి అని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది ఈ వ్యాధి బారిన పడి ప్రతి సంవత్సరం వేలాది మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.దీనితో ఆర్థిక నష్టముతోపాటు అకాల మృత్యువు బారిన పడుతున్నారు. నష్ట నివారణకైన ప్రపంచ ఆరోగ్య సంస్థవారు ప్రపంచ వ్యాప్తంగా డిసెంబరు 1వ తేదీన ఈ వ్యాధి వలన కలిగే అనర్థాలు, ఈ వ్యాధి బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన పెంచడమే దీని ప్రధాన ఉద్దేశ్యం.. అని అన్నారు. %హా×ణా% రహిత సమాజానికై ప్రజలలో అవగాహన కల్పించడానికి ప్రభుత్వంతోపాటు పౌర సమాజం కూడా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులచేత %హా×ణా% రహిత సమాజానికై కృషి చేస్తాము అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్, అమ్మయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు

# విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో పాల్గొన్న పవని జంగయ్య

ఘట్కేసర్ నవంబర్ 30 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో లింగపురం లో పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో జరిగిన విజిలెన్స్ అవేర్నెస్ వీక్ కార్యక్రమంలో ముఖ్య అతథిగా పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి ముల్లి పావని జంగయ్య యాదవ్, బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్.

ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ అవినీతి రహిత దేశమే లక్ష్యంగా ప్రతి ఒక్క పౌరుడు పని చేయాలని, ప్రతి ఒక్కరి మీద బాధ్యత ఉంటుందని, కావున ఇట్టి విజిలెన్స్ ద్వారా అవినీతి రహిత భారత్ నీ తయారు చేసుకోవాలని, ప్రతి ఒక్కరికీ సూచిస్తూ విజిలెన్స్ అవేర్నెస్ వీక్ (వి ఏ డబ్ల్యు) తన అచంచలమైన సమగ్రతకు ' భారతదేశపు ఉక్కు మనిషి'గా పిలువబడే సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ పుట్టిన వారంలో జరుపుకుంటాము . కొత్త భారతదేశం కోసం భారత ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా, సెంట్రల్ విజిలెన్స్ కమీషన్, దేశం యొక్క అగ్రగామి సమగ్రత అధికారంగా, ప్రజా పరిపాలనలో సమగ్రత, పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని పెంపొందించడానికి వివిధ కార్యక్రమాలను చేపట్టింది.కమిషన్ యొక్క బహుముఖ విధానంలో విజిలెన్స్ అవేర్నెస్ వీక్ పాటించడం చాలా కీలకమైన అంశం. అవినీతికి వ్యతిరేకంగా పోరాటంలో భాగస్వాములందరూ సమిష్టి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం మరియు ఉనికి, కారణాలు, గురుత్వాకర్షణ మరియు అవినీతి





ముప్పు గురించి ప్రజలకు అవగాహన కల్పించడం దీని ప్రాథమిక వ్యూహాలలో ఒకటి అని తెలిపారు.... ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు అనిత, నర్సింహ, నాయకులు గోవర్ధన్ , మల్లా రెడ్డి, లింగపురం ప్రజలు, పవర్ గ్రీడ్ అధికారులు తదితరులు

# సీఎం రిలీఫ్ ఫండ్ సహాయం అందజేత



నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన బాధితులకు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ సీఎంఆర్ఎఫ్ ద్వారా అందిన సహాయాన్ని అందజేశారు. కూకట్‌పల్లి డివిజన్ ప్రగతినగర్‌కు చెందిన బూటన్ దేవికి రూ.60వేలు, చందానగర్ డివిజన్ పీఏ నగర్‌కు చెందిన ముని శేఖర్‌కు రూ.60వేలు, ఆనంద్ కుమార్‌కు రూ.60వేలు, హఫీజ్‌పేట డివిజన్ కు చెందిన గంగారం యాదమ్మకు రూ.52,500, వివేకానందనగర్ డివిజన్ కు చెందిన శంకర్‌కు రూ.57,500 మంజూరు కాగా ఈ మేరకు ఆ చెక్కులను సదరు బాధితులకు జగదీశ్వర్ గౌడ్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ఆపదలో ఉన్న పేదలను ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ లేబర్ సెల్ చైర్మన్ నల్లా సంజీవ రెడ్డి, నియోజకవర్గ నాయకురాలు కల్పన ఏకాంత్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు భాష్పాక యాదగిరి, రవి కుమార్ నాయి, అయాజ్ ఖాన్, విష్ణు, పరుశురాం, సురేష్, ప్రదీప్, రవి కుమార్ గౌడ్, రాంచందర్ గౌడ్, వెంకట్ రెడ్డి, ఇస్మాయిల్, నితిన్ గౌడ్, మహిళలు తదితరలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజాపాలన విజయోత్సవ కళాయాత్ర

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) జనగామ జిల్లా కలెక్టర్ జిల్లా సమాచార పౌరసంబందాల శాఖ అధికారి డీపీఆర్వో పల్లవి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలన విజయోత్సవాల సందర్బంగా జనగామ టీమ్,తెలంగాణ సాంస్కృతిక సారధి ప్రజా పాలన కళా యాత్ర లో భాగంగా దేవరుప్పుల మండలం కడవెండి మాదాపురం, కోలుకొండగ్రామాల్లో ప్రభుత్వం అమలుపరుస్తున్న అభయహస్త ఆరు గ్యారాంటీల





పథకాలు మహాలక్ష్మి పథకంలో ఆర్టీసీ బస్సులల్లో మహిళాలకు ఉచిత బస్సు ప్రయాణం,రైతులకు రెండు లక్షల ఋణమాఫీ,సన్న వడ్లకు ఐదు వందల బోనస్సు,గృహజ్యోతితో నిరుపేదల ఇండ్లకు ఉచిత కరెంట్,ఆరోగ్యశ్రీతో పదిలక్షల రూపాయల ఉచిత వైద్యఖర్చు,మహిళా సాధికరతకు మహిళలకు వడ్డీలేని రుణాలు,యువత నైపుణ్యం కొరకు స్కిల్స్ డెవలప్మెంట్,నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన వంటి పథకాలు ప్రవేశపెట్టారని గ్రామ ప్రజలకు తమ ఆటపాటల ప్రదర్శనలతో చైతన్యం పరచడం జరిగింది,ఈ కార్యక్రమంలో, జనగామ జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల జనగాం జిల్లా అధ్యక్షులు గట్టగల్ల సంజీవ,టీమ్ లీడర్ పిన్నింటి రత్నం,బానోత్ గణేష్,కేమిడి కనుకరాజు, చెదిరి పద్మ,రంజాన్ సల్ల చామంతి,సల్ల మమత,తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ రైతు పండుగ మహాసభకు బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి . ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు. మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన రైతు పండుగ మహాసభకు. దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడునల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో. భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మహబూబ్ నగర్ రైతు పండుగ మహాసభకు బయలుదేరిన,జనగాం జిల్లా విజయ డైరీ అధ్యక్షుడు కాసారాపు ధర్మారెడ్డి, కొడకండ్ల ఏఎంసీ డైరెక్టర్ నల్ల సత్యనారాయణ, దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్, బానోతు రామచంద్రనాయక్, చిన్నమడూరు గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ దశరథ, ధర్మగడ్డ తండ గ్రామ శాఖ అధ్యక్షుడు భూక్య యాదగిరి, బానోత్ భాస్కర్ నాయక్, సీతారాంపురం గ్రామ శాఖ అధ్యక్షుడు రతన్, తీగల వెంకన్న రాజేందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు,

# శ్రీ చైతన్య లెక్చరర్ పై కేసు నమోదు

నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) : ఇంటర్మీడియట్ కళాశాలలో విద్యార్థినులను లైంగిక వేధింపులకు గురి చేస్తున్న కీచక లెక్చరర్‌పై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు వారు బాధితుల తల్లిదండ్రుల నుంచి ఫిర్యాదును స్వీకరించారు. పోలీసులు తెలిపిన ప్రకారం ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మదీనాగూడలోని శ్రీచైతన్య కళాశాలలో కెమిస్ట్రీ లెక్చరర్‌గా పనిచేస్తున్న కందుకూరి హరీష్ గత కొంత కాలంగా తమను లైంగికంగా వేధింపులకు గురి చేస్తున్నాడని విద్యార్థినులు తెలిపారు. తమతో సోషల్ మీడియా ఖాతాల ద్వారా అసభ్యంగా చాటింగ్ చేస్తున్నాడని, క్లాస్ రూమ్‌లోనూ అసభ్యంగా తాకుతున్నాడని, అసభ్య పదజాలం ఉపయోగిస్తున్నాడని వారు వాపోయారు. దీంతో ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

# గచ్చిబౌలిలో పర్యటించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖజాగూడలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి బస్తీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో సమస్యలను కార్పొరేటర్ దృష్టికి ఖాజాగూడ కాలనీ వాసులు తీసుకొని రాగా ఆయన తక్షణమే స్పందించి అక్కడే ఉన్న జిహెచ్ఎంసి, జలమండలి అధికారులతో ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులతో చర్చించారు. వెంటనే కొత్త భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ పనులను, సీసీ రోడ్ల నిర్మాణానికి కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయాలనిఅధికారులకు సూచించారు. ప్రతిపాదనలు సిద్ధం కాగానే నిధులు మంజూరు చేయించి త్వరగా పూర్తి చేసి ప్రజల కష్టాలు తీరుస్తామని తెలిపారు.

# పౌర హక్కుల పై అవగాహన అవసరం



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలోని శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు ఆర్ఐ రాజు. పంచాయతీ సెక్రటరీ పాండు. కానిస్టేబుల్ మధుసూదన్, భాష్పాక రాములు, కత్తుల సుధాకర్ జేరిపోతుల సాయిలు, పడమటింటి నరసింహ, తదితరులు పాల్గొన్నారు

# 143.53 కోట్ల నిధులతో ఉమ్మడి జిల్లాకు సంబంధించిన అభివృద్ధి పనులకు రిమోట్ ద్వారా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి




**నమస్తే హైదరాబాద్ :**
మహబూబ్ నగర్ జిల్లా

143.53 కోట్ల నిధులతో ఉమ్మడి జిల్లాకు సంబంధించిన అభివృద్ధి పనులకు రిమోట్ ద్వారా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా శనివారం మహబూబ్ నగర్ జిల్లాలో ఏర్పాటు చేసిన రైతు పండగ కార్యక్రమంలో పాల్గొని ఉమ్మడి జిల్లాలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు రూ.143.53 కోట్ల నిధులతో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. మహబూబ్ నగర్ పట్టణంలో ఉర్దూ ఘర్, శాదిఖాన, స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మాణానికి రూ. 45 కోట్ల నిధులతో శంఖుస్థాపన చేశారు.

ఉమ్మడి జిల్లాలోని నియోజకవర్గాల్లో 25 బి.టి రోడ్లకు రూ. 49.90 కోట్లు,
తాండాల నుండి గ్రామాలకు వెళ్లే మట్టి రోడ్లను బి.టి రొడ్డుగా మార్చేందుకు రూ. 10.68 కోట్ల నిధులతో చేపట్టే పనులకు శంఖుస్థాపన చేశారు.

మిడ్జిల్ నుండి కొత్తపల్లి కి వెళ్ళే బి.టి రోడ్డు ను రెండు వరసల రోడ్డు గా మార్చేందుకు రూ. 25 కోట్ల నిధులతో చేపట్టే పనులకు శంఖుస్థాపన చేశారు.

మహబూబ్ నగర్ పోతులమడుగు వద్ద రూ. 2.65 కోట్ల నిధులతో ఏర్పాటు చేసిన మినీ స్టేడియంకు ప్రారంభోత్సవం చేశారు.

జోగులాంబ గద్వాల జిల్లాలో మానోపాడ్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం అప్గ్రేడ్ కొరకు రూ. 3.25 కోట్లు, నందిన్నె కే.జి.బి.వి కి రూ. 2.70 కోట్లు, గట్టు కే జి.బి.వి కి రూ. 2.05 కోట్ల నిధుల పనులకు శంఖుస్థాపన చేశారు.

అదేవిధంగా గద్వాల సెంట్రల్ డ్రగ్ కంట్రోల్ స్టోర్, ప్రభుత్వ వైద్య కళాశాలను వర్చువల్ గా ప్రారంభోత్సవం చేశారు.

# హైదరాబాద్‌లో పుష్ప గాడి వైల్డ్ ఫైర్ జాతర..



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటిస్తోన్న పుష్ప 2 సినిమాపై అంచనాలు ఆకాశనంటుతున్నాయి. ఇప్పటికే రిలీజైన పోస్టర్స్, టీజర్లు, ట్రైలర్ సినిమాపై హైప్ ను క్రియేట్ చేశాయి. అందుకు తగ్గట్టే డిసెంబర్ 5న ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా విడుదల కానుంది. విడుదలకు కేవలం 5 రోజుల సమయం మాత్రమే మిగిలి ఉండడంతో ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు మరింత స్పీడ్ అందుకున్నాయి. పాన్ ఇండియా సినిమా కాబట్టి ఆ రేంజ్ కు తగ్గట్టుగానే ప్రమోషన్స్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే పట్నా, చెన్నై, కొచ్చి, ముంబైలో పుష్ప 2 ప్రమోషన్స్ ఈవెంట్స్ నిర్వహించాగా అభిమానుల నుంచి ఊహించని స్పందన వస్తోంది. ఇక ఆదివారం (డిసెంబర్ 01) హైదరాబాద్ లో జరగాల్సిన పుష్ప 2 ఈవెంట్ సోమవారం (డిసెంబర్ 02) కు వాయిదా పడింది. హైదరాబాద్ లోని యూసఫ్ గూడ పోలీస్ గ్రౌండ్స్ లో పుష్ప 2 ప్రమోషన్ ఈవెంట్ నిర్వహించనున్నారు. హైదరాబాద్ లో పుష్ప గాడి వైల్డ్ ఫైర్ జాతర పేరుతో నిర్వహించే ఈ ఈవెంట్ కు అల్లు అర్జున్, రష్మికతో సహా చిత్ర బృందమంతా హాజరు కానుంది. ఈ ప్రమోషన్ ఈవెంట్ కోసం ఏర్పాట్లు కూడా అట్టహాసంగా జరుగుతున్నాయి. ఇదిలా ఉంటే పుష్ప 2 ఈవెంట్ కు ముందు స్టార్ యాంకర్ సుమ షేర్ చేసిన ఒక పోస్ట్ వైరల్ గా మారింది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఆమె ఎమోజీలను ట్విట్టర్ లో పోస్ట్ చేసింది. దీంతో సోమవారం హైదరాబాద్ లో జరిగే 'పుష్ప 2' ఈవెంట్ కు సుమనే హోస్ట్ చేయనుందని ఇన్ డైరెక్టుగా హింట్ ఇచ్చింది. మొత్తానికి హైదరాబాద్ లో జరిగే పుష్ప 2ఈవెంట్ కు హోస్ట్ గా స్టార్ యాంకర్ సుమనే అని ఖరారైంది. దీంతో ఈ ఈవెంట్ కు మరో స్పెషల్ అట్రాక్షన్ జోడైంది. కాగా హైదరాబాద్ ఈవెంట్ తర్వాత ముంబై, కోల్ కత్తా లలో పుష్ప 2 ప్రమోషనల్ ఈవెంట్స్ నిర్వహించాల్సి ఉంది.

# డయాబెటిస్, కొలెస్ట్రాల్ సమస్య ఉన్నవారికి సూపర్ ఫుడ్ ఇది.. !



బెండకాయ తింటే మధుమేహం అదుపులో ఉండటంతో పాటు పలు ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. పుష్కలమైన పోషకాలతో నిండిఉండే బెండ కాయలో ఫైబర్, విటమిన్లు, మినరల్స్, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, సోడియం, కాపర్ వంటి పోషకాలు ఉన్నాయి. బెండకాయలో ఉండే పోషకాలు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. ఇది డయాబెటిస్ ఉన్నవారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. బెండకాయ రోగనిరోధక వ్యవస్థపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. బెండకాయలో ఉండే పీచు శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. బెండకాయలో ఫ్లేవనాయిడ్స్, పాలీఫెనాల్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు అధికం. బెండకాయలో కేలరీలు తక్కువగా ఉంటాయి మరియు ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మనల్ని ఎక్కువ సేపు నిండుగా ఉంచుతుంది, తద్వారా అనవసరమైన తినడం నిరోధిస్తుంది. బెండకాయలో ఉండే పీచు జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలను తగ్గిస్తుంది.

కళ్లకు, ఎముకలకు బెండకాయ చాలా మంచిది. బెండకాయలో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది, ఇది హృదయ ఆరోగ్యానికి మంచిది. బెండకాయలో క్యాన్సర్ నిరోధక గుణాలు ఉన్నాయి. పేగు క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. బెండకాయలో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది, ఇది కంటి ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనది. కిడ్నీ సమస్యలు ఉన్నవారు బెండకాయలను తినే ముందు వైద్యుని సలహా తీసుకోవాలి.

# ఏటీఎమ్ నుంచి పీఎఫ్ డబ్బులు విత్‌డ్రా..




ఉద్యోగం చేసే ప్రతీ ఒక్కరికీ పీఎఫ్ అకౌంట్ ఉంటుందనే విషయం తెలిసిందే. ప్రతీ నెల ఉద్యోగి జీతంలో 12 శాతాన్ని ప్రతీ నెల పీఎఫ్ ఖాతాలో జమ చేస్తారు. యజమాని కంపెనీ కూడా అదే మొత్తంలో జమ చేస్తుంది. పీఎఫ్ ఖాతా అనేది మంచి పొదుపు పథకంలాగా పనిచేస్తుంది. ఇందులో డిపాజిట్ చేసిన మొత్తానికి వడ్డీ లభిస్తుంది. ఉద్యోగులకు ఉన్నపలంగా డబ్బు అవసరపడితే ఈ మొత్తాన్ని ఉపయోగించుకునే అవకాశం కల్పించారు. సాధారణంగా పీఎఫ్ అకౌంట్‌లో ఉన్న డబ్బును విత్‌డ్రా చేసుకోవడానికి పెద్ద ప్రాసెస్ ఉంటుంది. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే వారం రోజుల పనిదినాల తర్వాత అకౌంట్‌లోకి డబ్బు జమ అవుతుంది. ఇదంతా పెద్ద ప్రాసెస్ అయితే ఈ ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంటోంది. సేవింగ్స్ ఖాతా నుంచి ఏటీఎమ్ ద్వారా డబ్బులు విత్ డ్రా చేసుకునే విధంగా పీఎఫ్ ఖాతాలో డబ్బులు విత్‌డ్రా చేసుకునే విధానాన్ని అందుబాటులోకి తీసుకున్నారు.

ఇందులో భాగంగానే ఈపీఎఫ్‌వో 3.0 పథకం కింద పీఎఫ్ ఖాతాదారుల కోసం కొత్త సౌకర్యాలను తీసుకువస్తోంది. %జ్రూఖీ% 3.0 కింద, %ూఖీ% ఖాతాదారులకు త్వరలో ఏటీమ్ కార్డును పోలిన ఒక కార్డును ఇవ్వనున్నారు. దీని సహాయంతో ఈపీఎఫ్ఓ మెంబర్స్ పీఎఫ్ ఖాతా నుంచి ఏటీఎమ్ నుంచి డబ్బును విత్‌డ్రా చేసుకోవచ్చు. భారత ప్రభుత్వం త్వరలోనే ఈపీఎఫ్ఓ 3.0 విధానాన్ని అమలు చేయాలని చూస్తోంది. వచ్చే ఏడాది మే-జూన్ నాటికి ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

ఈ కొత్త విధానం అందుబాటులోకి వస్తే ఉద్యోగులు పీఎఫ్ మొత్తాన్ని చాలా సులభంగా పొందొచ్చు. అయితే ఇందుకోసం ముందుగా ఏదైనా దరఖాస్తు చేసుకోవాలా.? ఏ అంశాల ఆధారంగా పీఎఫ్ అమౌంట్‌ను అందిస్తారు. లాంటి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. వచ్చే ఏడాది ప్రారంభంలో ఈ కొత్త విధానానికి సంబంధించి అధికారిక ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

# ఉత్కంఠగా డబ్ల్యూటీసీ ఫైనల్ రేసు..



ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-25 ??ఫైనల్ రేసు చాలా ఉత్కంఠగా మారింది. భారత్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, శ్రీలంక, న్యూజిలాండ్‌లు ఫైనల్ రేసులో ప్రధాన పోటీదారులుగా నిలిచాయి. తాజాగా పెర్త్ టెస్టులో ఆస్ట్రేలియాను ఓడించి పాయింట్ల పట్టికలో టీమిండియా మొదటి స్థానంలో నిలిచింది. అయితే ఇప్పుడు ఆస్ట్రేలియాకు మరో పెద్ద దెబ్బ తగిలింది. ఇప్పుడు ఆ జట్టు టాప్-2 ప్లేస్ నుంచి కిందకు పడిపోయింది. డర్బన్‌లోని కింగ్స్‌మీడ్‌లో దక్షిణాఫ్రికా-శ్రీలంక మధ్య 2 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో మొదటి మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా జట్టు 233 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో 2023-25 ??ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో భారీ మార్పులు చోటు చేసుకున్నాయి. శ్రీలంక జట్టు ప్రస్తుతం దక్షిణాఫ్రికా పర్యటనలో ఉంది. ఇరు జట్ల మధ్య 2 మ్యాచ్‌ల టెస్టు సిరీస్ జరుగుతోంది. సిరీస్‌లో మొదటి మ్యాచ్ కింగ్స్‌మీడ్ డెర్బీలో జరిగింది. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా జట్టు 233 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో దక్షిణాఫ్రికా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికను పూర్తిగా మార్చేసింది. దక్షిణాఫ్రికా జట్టు మొత్తం 9 మ్యాచ్‌ల్లో 5 విజయాలు, 3 ఓటములతో రెండో స్థానంలో నిలిచింది. ఆజట్టు విజయాల శాతం పాయింట్లు ఇప్పుడు 59.25గా మారింది. దీంతో ఆస్ట్రేలియా జట్టు ఫైనల్ రేసులో వెనుకబడింది. మరోవైపు శ్రీలంక జట్టు 3వ స్థానం నుంచి 5వ స్థానానికి పడిపోయింది. 10 టెస్టు మ్యాచ్‌ల్లో ఆ జట్టుకు ఇది 5వ ఓటమి. లంక జట్టు విజయాల శాతం 50.00గా ఉంది. ఇది అంతకుముందు 55.56. దీంతో పాటు 15 మ్యాచుల్లో 9 విజయాలతో 61.11 శాతం పాయింట్లతో టీమ్ ఇండియా అగ్రస్థానంలో కొనసాగుతోంది. అయితే ఆస్ట్రేలియా జట్టు 13 మ్యాచ్‌ల్లో 8 విజయాలు సాధించి 57.69 శాతం పాయింట్లతో మూడో స్థానానికి పడిపోయింది. అంటే ఇప్పుడు దక్షిణాఫ్రికాకు టీమిండియాను అధిగమించే అవకాశం దక్కబోతోంది. ఇలాంటి పరిస్థితుల్లో అడిలైడ్ టెస్టులో టీమిండియా ఎలాగైనా గెలవాల్సిందే

**Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..**

NH paper 01-12-24 (4).pmd 4 12/1/2024, 3:51 AM